విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 2, మే 2025 | 8 పేజీలు

ఘనంగా మేడే వేడుకలు

- ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే దేశానికి భద్రత ఉండదు
- మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కాపాడడానికి ఐక్యంగా ఉద్యమించాలి
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: దేశంలో ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే దేశానికి భద్రత ఉండదని కార్మికులకు హక్కులు కోల్పోతారని అందుకోసమే కార్మిక హక్కుల భద్రత కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాధ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం 139వ మే డే దినోత్సవం సందర్భంగా తిరుపతి నగరంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 142 ప్రాంతాల్లో జెండాలను ఎగురవేసి ఘనంగా మేడే ఉత్సవాలను సంబరాలను కోలాహలంగా జరుపుకున్నారు తిరుపతి నగరంలో తిరుపతి రుయా హాస్పిటల్ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ , సిపిఐ జిల్లా కార్యాలయం నందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాధ రెడ్డి జెండాలను ఎగురవేశారు. టాక్సీ యూనియన్ నాలుగు సెంటర్లలో మరియు ఆటో యూనియన్ 57 సెంటర్లలో కే రాధాకృష్ణ ఎన్ శివ ఎం వెంకటేష్ ఎన్ డి రవి సురేష్ ఏపీ బాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు మున్సిపాలిటీ యూనియన్ ఆధ్వర్యంలో 27 సెంటర్లలో బి తులసింద్ర దొరస్వామి మధురమోహన్ వంశీ ప్రదీప్ ఉమాపతి ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు. గాంధీపురం ఓటేరు గంగరిద్దుల కాలనీలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు జెండాలను ఎగురవేశారు సమతా నగర్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య జండా ఎగరవేశారు లీలామహల్ సర్కిల్ లోనే వీధి విక్రయదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను సిపిఐ నగర కార్యదర్శి జల్లా

2లో

సీ్కం కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచి

ఉద్యోగ భద్రత కల్పించాలి

- అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి
- రక్త తర్పణంతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలి
- కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం తగదు - ఘనంగా 139 మేడే ర్యాలీ

విశాలాంధ్ర-పుత్తూరు: మే డే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు అన్నారు. గురువారం 139 మే డే ఆవి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం దగ్గర నుంచి అంబేద్కర్ స్టాచ్ వరకు కార్మికులు ర్యాలీగా మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం. కార్మికుల హక్కుల కాలరాసే 4 లేబర్ కోడ్స్ చట్టాలను వ్యతిరేకిస్తాం ఆటో కార్మికులకు అసంఘటిత హమాలీ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలి ఈ సందర్భంగా నగిరి పట్టణంలోని ఐదు రాష్ట్ర ఆటో స్టాండ్ నందు నగరి ఏరియా హాస్పిటల్ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ జరిగింది. మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన జండా ఆవిష్కరణ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామనాయుడు అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందస్వామి

2లో

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై

పోరాటానికి సన్నద్ధం కావాలి

- చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపు
- చిత్తూరులో ఘనంగా మే డే వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: కార్మిక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో 139వ మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నగరంలో ప్రాంతాల్లో వివిధ సంఘాల జండాలను సిపిఐ, ఏఐటీయూసీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, నాయకులు ఎర్రజెండాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికవర్గం 1886 నుండి సాధించుకున్న చట్టాలను, కార్మిక హక్కులను కాలరాయడానికి కుట్రలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపుని చ్చారు. నగరంలోని హైరోడ్‌లో భారతదేశంలో కార్పొరేట్ శక్తులు, రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలను ఏ విధంగా ఇబ్బంది కలిగిస్తున్నారో కన్నులకు కట్టినట్టుగా చిత్రాన్ని చిత్రీకరించారు. ఇది అందరినీ ఆకట్టుకుంది. చిత్తూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏపీపిడిటి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ వన్ డిపో టూ డిపో, ఏపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ఐఎంఎఫ్ఎల్, సివిల్ సప్లై, జనరల్ హమాలీ, ఫీడ్ హమాలి ఆటోస్టాండ్లలో ఎర్రజెండాలు

2లో

పౌల్ట్రీ రంగం ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగాలలో ఉన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆరిఫ్ తో కలిసి పౌల్ట్రీ రంగంలో ఉపాధి అవకాశాల నిమిత్తం ఆసక్తి ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తో పాటు పాడి పరిశ్రమ,పౌల్ట్రీ రంగాల ద్వారా ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సహకారం తో ముందుగా పౌల్ట్రీ రంగంలో విజయవంతమైన రైతులతో తగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు పౌల్ట్రీ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సాయం నిమిత్తం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపడతామని ఇందుకు అవసరమైన డిపిఆర్ లను రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు.పశుసంవర్ధక శాఖ ఏడి ల ద్వారా వారి పరిధిలో ఉన్న రైతుల్లో పాడి పరిశ్రమ మరియు పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని అందుకు అనుగుణంగా అవసరమైన ఆర్థిక సాయం అంశంపై బ్యాంకులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు జిల్లాస్థాయిలో ఒక

2లో

మరమ్మతులు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధించిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువులోపు పంపించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులు, ఇంజినీరింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖలు మరమ్మత్తుల అవసరాలను గుర్తించి, అవసరమైన నిధుల అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా అవసరమైన నిధులు సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) ద్వారా సమీకరించి మరమ్మతులు

2లో

ఉద్యోగ భద్రత కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి) జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు.దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరెట్ల ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ విశాఖ ఉక్క సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను సంకనేత్తుకొని ఇటు ఉద్యోగులను అట ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మపలికి కాలయాపన చేయడం తగదన్నారు.అసంఘటిత రంగ ఆటో టాక్సీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ తో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందస్వామి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ ఏఐటియుసి పట్టణ నాయకులు మురళి భాష శేఖర్ నాగరాజు సతీష్ విజయ్ కుమార్ ఆటో యూనియన్ నాయకులు శేఖర్ మునిరత్నం ఆనందరాజు రమేష్ మనీ నందకుమార్ సుబ్రహ్మణ్యం దశరథ ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు నాగోమి శాంతి మల్లికమ్మ హేమ సుజాత సంపూర్ణ పార్వతి వసంత కుట్టి లక్ష్మీ పవిత్ర ఆరున మంగమ్మ ఏఐవైఎఫ్ నాయకులు మహేంద్ర భాగ్యరాజ్ సురేష్ ఆశ, ఆటో, మున్సిపల్ వర్కర్స్, ఏరియా హాస్పిటల్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

పోరాటాలకు సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి) ఆహిష్క రించారు. ఫీడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం బాలరాజు నాయుడు ఏఐటీయూసీ నాయకులు దాసరి చంద్ర, గోపీనాథ్, మణి, వెంకటేష్, జయచంద్ర,రమాదేవి, మహిళా సమాఖ్య నాయకులు విజయ గౌరీ, జమీలబి, కుమారి, కవిత, దేవయాని, ఆరు ముఖం రెడ్డి, సత్యమూర్తి,ఎం విజయ్ కుమార్, పి.రఘు, బాలాజీ రావు, సుగుణ,సుకన్య, సుభాషిని, చిరంజీవి,జయశంకర్,వినాయక, ప్రేమ్ రాజ్, గణేషన్, మణికంఠ, దామోదర్ రెడ్డి, శంకర్, మురుగేష్, మోహన్, కమల్, నాగరాజా, గోపాల్ నాయుడు, కృష్ణ, సిస్టర్ బేబీ, సిస్టర్ పుమాల, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి) కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ..కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఈసీ మెంబర్ రమేష్ మాట్లాడుతూ పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులు మాత్రమే ఈ రంగంలో రాణించగలరని వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను మా సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ ఈ సి జోనల్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, యాదమరి బంగారు పాల్యం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) విశ్వనాథ్ సిహెచ్ శివకుమార్ ఎగరవేశారు వీధి విక్రయ దారుల సంఘం 12 సెంటర్లలో ఎన్డీ రవి సిహెచ్ శివకుమార్ శ్రీనివాసులు బాలాజీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 22 సెంటర్లలో జే విశ్వనాథ్ ఎన్డి రవి కుమార్ గోవింద్ స్వామి ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 4 సెంటర్లలో మహేంద్ర గిరి నాయుడు, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. తిరుపతి బాలాజీ కాలనీలోనే ఇంద్రానగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఏఐటిసి కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి ప్రారంభోత్సవం చేయగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ జెండా ఆవిష్కరణ చేసి చేశారు అనంతరం బాలాజీ కాలనీ నుండి కృష్ణాపురం వరకు భారీ సంఖ్యలో జండాలను చేతబట్టి డప్పుల చెప్పులతో కార్మిక హక్కులు కాపాడుకోవాలని నినాదాలతో ఉత్సాహంగా ప్రదర్శన జరిగింది కృష్ణా పురం ఠాణా సర్కిల్లో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 400 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వైకుంఠపురం ఆర్చి వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాముల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను హరినాథ్ రెడ్డి ఆవిష్కరించి 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు చట్టబద్ధమైన ఎనిమిది గంటల పని దినం సాధించుకోవడంలో కార్మికుల పోరాటాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు ఇప్పుడు మారినటువంటి పరిస్థితులలో ఈరోజు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని పెరిగినటువంటి ఈ పరిస్థితుల్లో పని భారం తగ్గించి మన వేతనాలు మన జీవన పరిస్థితులు మెరుగు పరచాల్సిన ప్రభుత్వాలు కార్మికులకు పట్ల చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో 12 గంటల పని విధానం తిరిగి తీసుకొచ్చి చట్టబద్ధం చేయాలని ప్రయత్నిస్తున్నారని కొంతమంది పెట్టుబడిదారులైతే కార్మికులు ఎక్కువ కాలం పని చేయకపోతే దేశం అభివృద్ధి జరగదని ఉత్పత్తి రాదని చెప్తే ఇంకొక ఆయన ఇంట్లో ఉండి పెళ్ళాం మొఖం చూసుకుంటూ ఉంటారా వచ్చే కార్మికులుగా ఫ్యాక్టరీలలో పనిచేయుటని మాట్లాడుతున్నారు. పెట్టుబడిదారులు డబ్బుండే వాళ్ళు భార్యా పిల్లలతో విలాసవంతమైన జీవితం గడుపుతుంటే కార్మికులు మాత్రం పని ప్రదేశాలలో ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా పనిచేసి మగ్గి మగ్గి చావాలని కోరుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. 1886కు ముందు పరిస్థితులు మళ్లీ పునరావతం కావాలనే ప్రయత్నం జరుగుతున్నదని దీనిపై కార్మికులు కన్నెర్ర చేయకపోతే తీవ్రమైనటువంటి నష్టం జరుగుతుందని మండిపడ్డారు. ఈ మేడే సందర్భంగా ఆధ్వర్యంలో కార్మిక హక్కులు కాపాడడం కోసం ఈ దేశ ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడడం కోసం భద్రత కోసం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ఉద్యమించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కుల తో పాటు దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని సైతం పూర్తిగా నాశనం చేయాలని కార్పొరేట్లకు ఊడిగం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి అరాచకాలు అక్రమాలు పెరుగుతున్నాయని వీటిని పెంచి పోషించడానికి ప్రభుత్వాలు ఉన్నాయి తప్ప వాటిని నివారించడానికి మాత్రం ఏ మాత్రం చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు కార్మికులకు ఉన్న హక్కులను భద్రతను కల్పించాలని అసంఘటితరంగా కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరెండింటు, ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ సూపర్డెంట్ పార్థసారధి రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాధ్ ఏఐటియుసి నగర కార్యదర్శి ఎన్ డి రవి, వివిధ ప్రజా సంఘాల నాయకులు కే పద్మనాభరెడ్డి ఎన్ శివ సి హెచ్ శివ కుమార్, మహేంద్ర నరసింహులు ఏపీ బాల, వెంకటేష్ రైల్వే బాల ఎల్కే నాయుడు సురేషు అల్లాబక్షు శ్రీనివాసులు బాలాజీ హరిబాబు గిరిబాబు సురేషు వెంకటేశు అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ గొడవలో దాడులు

దానిని విలేకరులపై దాడిగా సృష్టించడం సరికాదు

దాడులు, అక్రమ కేసుల సంస్కృతి వైసీపీదీ

తాము తప్పులు చేసి టీడీపీపై రుద్దడం సబబుకాదు

టీడీపీ ఎస్టీ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో సాక్షి విలేకరి హరీష్ రెడ్డికి తలెత్తిన వివాదంలో చోటుచేసుకున్న గొడవలో దాడులు జరిగాయి. ఈ దాడుల్లో హరిష్ రెడ్డితో కలిసి మరో సాక్షి విలేకరి శ్రీను పాల్గొన్నాడు. జరిగిన ఈ దాడుల్లో కూడా పెద్దగా దెబ్బలు తగిలినట్లు కనిపించ లేదు. కానీ ఇరువురూ కేసులు పెట్టుకున్నారు. అయితే అసలు వ్యవహారాన్ని పక్కకునెట్టి తమ రాజు వారి మాటలకు కట్టుబడి ఎంజీఎం ఆసుపత్రిలో అడ్మిటయ్యారు. ఈ బెట్టింగ్ గొడవను రాజకీయ వివాదంగా సృష్టించి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పెద్ద డ్రామాకు తెరలేపారని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య వ్యాఖ్యానించారు. టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చుక్కల రమేష్ తో కలిసి గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ పెద్దనేరం.. ఈ విషయం బయటకు వస్తే తమవారికి ఇక్కట్లు తప్పవని రాజకీరంగు పులమడానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. బెట్టింగ్ గొడవ ఎక్కడో జరిగితే టీడీపీ, జనసేన ఫ్లెక్సీల వివాదం వద్ద సంఘటన జరిగినట్లు చెప్పడంలోనే నాటక ప్రదర్శన తెలుస్తోందన్నారు. ఎటువంటి గాయాలు లేకుండా ఎంజీఎం ఆసుపత్రిలో ఉన్న విలేకరులు శ్రీను, హరీష్ రెడ్డిలను పరామర్శించిన క్రమంలో మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరంగా ఉన్నాయన్నారు. తమ సాక్షి విలేకరులంటూ ప్రస్తావించిన ఆయన టీడీపీ నాయకులు దాడులు చేసినట్లు ఆరోపించడంలో నిజం లేదన్నారు. అసలు విషయాన్ని బయటకురానీయకుండా కొత్త నాటకానికి తెరతీసారని చెప్పారు. దాడులకు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ కానీ, మా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కానీ ప్రోత్సహించే పరిస్థితి లేదన్నారు. వైసీపీ అధికారంలో మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో విలేకరులపై అసలైన దాడులు జరిగాయన్నారు.

మెడికల్ షాప్ యజమాని దారుణ హత్య

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో గురువారం ఉదయం పట్టపగలే దుండగులు ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసి పరార య్యారు. దామలచెరువులో మెడి కల్ షాప్ నిర్వహిస్తున్న అశోక్ (50)అనే వ్యక్తి గురువారం ఉదయం దారుణ హత్యకు గురయ్యాడు. దామలచెరువు చెందిన అశోక్ ను గుర్తు తెలియని వ్యక్తులు దామలచెరువు-మొగరాల మార్గ మధ్యంలో కృష్ణాపురం జంక్షన్ వద్ద కిరాతకంగా నరికి చంపారు. మృతుడి భార్య అనిత పులిచెర్ల మండలంలోని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తుంది. ద్విచక్ర వాహనంలో భార్యను తీసుకొని వెళ్లి ఆసుపత్రి వద్ద వదిలి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో దారి కాచిన దుండగులు అతడిని హత్య చేసి పరారయ్యారు. ఈ సంఘటనతో స్థానికల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దారుణ హత్య సమాచారం అందడంతో డిఎస్పి ప్రసాద్ సంఘ టన స్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రప్పించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చంద్రగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సి.ఐ సుదర్శన్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాణ్యతగా పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా, ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, ఆర్ఓ త్రాగునీటి ప్లాంట్ లాంటి పనులు నాణ్యతతో, లోపంలేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. నాసిరకం మెటీరియల్‌ను వాడరాదని స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మత్తుల నిమిత్తం ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో వినియోగించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పూర్తయిన వసతి గృహాలను స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంభించాలన్నారు. బాలికల వసతి గృహాలకు ప్రహరీ గోడల నిర్మాణాన్ని కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యం రెడ్డి (ఏపీడబ్ల్యూఐడీసీ), జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజాసోము, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (ఇంచార్జి) వెంకటేశ్వరరావు, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త గీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

విశాలాంధ్ర-పలమనేరు: చికాగో నగరంలో కార్మి కులు వీరోచిత పోరాటం చేసి హక్కులను సాధిం చుకున్నారని, వారి పోరా ట స్ఫూర్తితో కార్మిక, ఉద్యోగులు తమ హక్కుల కోసం పొరాడా లని ఎఐటియుసి జిల్లా నాయకులు చిన్నకేశవులు అన్నారు. మే డే సందర్భంగా ఎఐటియుసి పట్టణ కార్యదర్శి బుర్రా మంజునాథ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బస్టాండ్ కూడలి నెహ్రూ విగ్రహం, మున్సిపల్ కార్యాలయం, కీలపట్ల ఆటో స్టాండ్, ఎ పి ఎస్ ఆర్ టి సి డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. హక్కులను సాధించుకునేందుకు కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని. కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా అమలవు తున్న 4 లేబర్‌కోడ్‌లను వెంటనే ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, కార్యదర్శి జాన్ ఆనంద్, నాయకులు బాబు మురళీమోహన్ చంద్రయ్య భూపాల్, ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి నూర్ భాష, వర్కింగ్ ప్రెసిడెంట్ హేమాచలం, ఏపీ జిఓఈఏ రాష్ట్ర కోశాధికారి బాల సుబ్రమణ్యం, పలమనేరు, బైరెడ్డి పల్లి అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు శాంతమ్మ, రాధమ్మ, జ్యోతి, సుజాత, కార్మికులు పాల్గొన్నారు.

తిరుచానూరులో ఘనంగా మే డే

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో 139వ మేడేని అత్యంత ఘనంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు వీధి వర్తక వ్యాపారస్తులు తిరుచానూరు పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరిగిందని ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏటీఎం ఆటో స్టాండ్ వద్ద అలాగే అన్నదాన సత్రం దగ్గర గల ఆటో స్టాండ్ వద్ద ఆయన జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక అష్ట కష్టాలు పడుతున్నారని తోలిన బాడుగలు మొత్తం పెనాల్టీలకే సరిపోతున్నాయని కనుక ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 10వేలు పింఛన్ సౌకర్యం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని ఆటోలు పెట్టుకోవడానికి స్టాండ్లు కు స్థలాలు కేటాయించాలని ఆయన అన్నారు ఆ తర్వాత మజ్జిగ పంపిణీ కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలతో కార్మికులందరూ బాణాసంచాలు పేల్చి మేడేని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి వార్డు సభ్యులు చంద్ర బాలు రియాజ్ జగదీష్ బాలు రామకృష్ణ వెంకటరమణ రమేష్ బాల ముని నాని కార్తీక్ మాతయ్య వాళ్ళని మురళి రమేష్ తదితరులు పాల్గొన్నారు

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారం కూడలిలో టీడీపీ నేత పోలూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ఈ చలివేంద్రం ప్రారంభించారు. అదేవిధంగా కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంతా రమేష్, ఎస్కే షాబుద్దీన్, బాలయ్య, లోకేష్, వెంకటరమణ, ఎంఎస్ రెడ్డి, దొరబాబు, కేవీ ప్రతాప్, మురళి, గోపి యాదవ్, గంగిరెడ్డి, భాస్కర్, మునెయ్య, మహేష్, గంగాధరం, అస్లాం, చందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని ఏఐటియుసి యూనియన్ హమాలీల నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో గోకుల్ సర్కిల్ నందు మే డే దినోత్సవ వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ నాయకులు వెంకటరమణారెడ్డి రామ్మూర్తి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మున్నా ఏఐటీయూసీ జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి కార్మికులక

హక్కులపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-నాయుడుపేట: అంతర్జాతీయ లేబర్ డే సందర్భంగా నాయుడుపేట లీగల్ సర్వీస్ కమిటీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో న్యాయ విజ్ఞానతచైతన్య సదస్సు నిర్వహించింది. కార్మికులు హక్కులపై అవగాహన పెంచుకుని చైతన్యం కావాలని నాయుడుపేట జూనియర్స్ సివిల్ జడ్జి పి.మీనాక్షి సుందరి సూచించారు. కార్మికులు సమాజాభి వృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశ చెంచు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా మే డే వేడుకలు

- మే డే స్ఫూర్తి తో కార్మికుల హక్కులను కాపాడుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడు కోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. 139వ మే డే దినోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని సీపీఐ, ఏ.ఐ.టి.యు.సి నాయకులు ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. మే డే సందర్భంగా గూడూరు పట్టణంలోని మున్సిపాలిటీ, పాత బస్టాండ్, 24 సొసైటీ కార్యాలయం పక్కన, బైపాస్ కూడలి, గాంధీ నగర్, కోర్టు సెంటర్, తదితర ప్రాంతాల్లో సీపీఐ నాయకులు 11 జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను నేడు కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం కలరాస్తుందన్నారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా, 8 గంటలు పని దినం అమలు జరగకుండా కార్మిక సంఘాలు పెట్టకుండా కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశాన్ని దోపిడీ దార్లుకు, పెట్టుబడి దారులకు దోచుకోవడానికి అనుగుణంగా పాలన సాగిస్తుందన్నారు. ఏదైతే పని గంటలు కోసం, కార్మిక హక్కులు కోసం పోరాటం చేసి సాధించుకున్న ఫలితంగా ఏర్పడిన మేడే స్ఫూర్తితో హక్కులు సాధన కోసం, చట్టాలను కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్. కుమార్ మాట్లాడుతూ మతోన్మాదానికి, మన వాదానికి వ్యతిరేకంగా కార్మిక శక్తి అంతా ఏకమై తమ హక్కులను సాధించు కోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఏ.ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ పోరాటాల తోనే కార్మికులు తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ఏ.ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవులు, యాకోబు, ఏడుకొండలు, చిన్న కొండయ్య, వెంకట కృష్ణ, చంటి, శివ, భవన నిర్మాణ కార్మికులు రాజ, శ్రీను, వెంకటయ్య, ముఠా యూనియన్ నాయకులు వెంకటయ్య, చెంచయ్య, ఆటో కార్మికులు విక్రమ్, రమేష్, దశయ్య, లక్ష్మమ్మ కిష్టయ్య, గిరి, కార్తీక్, గోవిందు, గౌస్ బాషా, బైపాస్ ఆటో యూనియన్ కార్మికులు శ్రీనివాసులు, శ్రీనివాసులు, ఉమర్ భయ్, ప్రసాద్, సంధని, మల్లి, సురేష్, శివ మణి, రాజేష్, వెంకటేశ్వర్లు, రవి, సురేంద్ర, ఉదయ్, విజయ్, అమర్నాథ్, అంకయ్య, మోహన్, సీనీ, డానీయేల్, శ్రీనివాసులు, చిన్నారులు అమృత, బాస్సీవిత్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని హైప్స్వి షాపింగ్‌మాల్‌లో జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు, హక్కులు, విధులు గురించి అక్కడ పనిచేసే సిబ్బందికి వివరించారు. ప్రతి ఒక్కరూ కార్మిక చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, శ్రీరామ్, మల్లికార్జున, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి నాయకులు పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-వెంకటగిరి: ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య వితంతు పెన్షన్లను వెంకటగిరి నియోజకవర్గ 17వ వార్డులో తూర్పు వీధి కలివేలమ్మ సందులో లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకు వెళ్లి సచివాలయం అధికారులతో కలిసి కూటమి జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు మంకు ఆనంద్ చమ్మండి రాధమ్మ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పంపిణీ చేశారు.

మండల కేంద్రంలో ఎర్రజెండాల రెపరెపలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో మేడేని పురస్కరించుకొని కార్మికుల పిలుపుమేరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ రద్దుకై పోరాటాలని తీవ్రతరం చేస్తామని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా అంగన్వాడీ కార్మికులు నినాదాలు చేస్తూ మండల కేంద్రంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సెక్రటరీ గుడ్లూరు భారతి మాట్లాడుతూ మేడేను పురస్కరించుకొని ర్యాలీ నడపడం జరిగిందని, రాబోవు కాలంలో మండలంలో కార్మికులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ వెంకటరత్నమ్మ రాష్ట్ర కమిటీ మెంబర్ ఈ శకుంతల ప్రాజెక్టు లీడర్ ఆర్ సరోజ, తిప్పక్క తదితర అంగన్వాడి సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

మహిళలు చైతన్యవంతులు కావాలి: పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-పాకాల: నియోజకవర్గంలోని మహిళలందరూ చైతన్యవంతులు కావాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాకాల మండలంలోని పాకాల, కే వడ్డేపల్లి గ్రామ పంచాయతీలలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాలను పులివర్తి సుధా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ అత్యాధునిక సాంకేతికతను అంది పుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలలో భాగంగా ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. టైలరింగ్ శిక్షణలోపాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ తో పాటు ఉచిత కుట్టు మిషన్ అందజేస్తోందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో మహిళల ఆర్థికంగా ఎదగడమే కాకుండా పాకాల మండలంను మొదట స్థానంలో చూడాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరిక అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని మహిళలందరూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపడుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం లో శిక్షణ పొంది జ్యూట్ బ్యాగ్, ఆన్లైన్ డిజిటల్ మార్కెటింగ్ వంటిఇతర పథకాలలో మహిళలు పాల్గొని చంద్రగిరి నియోజవర్గానికి గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు, జడ్పిటిసి పద్మజా రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకరయ్య సర్పంచులు కస్తూరి, వరలక్ష్మి ఎంపీడీవో అరుణ ఈఓఆర్డి శశిరేఖ, ఏపిఎం మోహన్ పంచాయతీ కార్యదర్శులు లావణ్య లత, కిరణ్మయి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కాపాడడానికి ఐక్యంగా ఉద్యమించాలి

బిఎస్ఎన్ఎల్ పిజిఎం ఆఫీస్ నందు 139వ మే డే దినోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: మేడే 139వ దినోత్సవాన్ని ఏఐటియూసి ఘనంగా జరుపుకున్నారు. మేడేను పునస్కరించుకుని బిఎస్ఎన్ఎల్ పిజిఎం ఆఫీస్ నందు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్ యూనియన్ ఎన్ఎఫ్టిఈ జెండావిష్కరణ చేసి మేడే గురించి విపులంగా చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవిందస్వామి హాజరై చికాగో నగరంలో కార్మికులు 12 గంటల పని దినాన్ని నిరసిస్తూ చేసిన పోరాటాన్ని పోలీసులు చేసిన కాల్పులకు ఎంతోమంది కార్మికులు బలిగొన్నారు ఆ రక్తపాతంలో మునిగిన వారి డ్రస్సులతోనే జెండాగా రూపొందించి మేడేను కార్మికులు ఘనంగా జరుపుకోవడం జరిగింది అప్పటినుండి 8 గంటల పని దినాన్ని అమలకు వచ్చినది కానీ ఇప్పటి మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడలుగా విభజించి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నారు దీనికి అనుసంధానంగా అన్ని ట్రేడ్ యూనియన్ సంఘాలు మే నెల 20 తేదీ బందుకు పిలుపునివ్వడం జరిగినది బిఎస్ఎన్ఎల్ ఆఫీసు నందు గల కార్మికులందరూ కలసి ఆ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమమునకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గుర్రప్ప జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ధనంజయుడు వెంకటసుబ్బయ్య రామమూర్తి మహిళా కార్మికులు అమరావతి తో పాటు నలుగురు మహిళలు ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సౌందర్య రాజన మరియు కృష్ణయ్య సుధాకర్ ఇంకను 15 మంది కార్మికులు పాల్గొనడం జరిగినది.

ఎ.రంగంపేటలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం ఎ.రంగంపేట గ్రామం లో వైభవంగా గంగ జాతర వేడుకలు జరిగాయి. ఈ జాతర కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఎ ఎం సి చైర్మన్ గౌస్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ ఏజీ పల్లి బాల, నక్కూరు ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పులివర్తి వినీల్ గ్రామస్థులను పేరు పేరునా ఆప్యాయంగా పలకరించారు. తలకు పాగాగట్టి ఎగువ పూరు నడివీధి గంగమ్మ తల్లి, దిగువ పూరిలోని దొడ్డి గంగమ్మ తల్లులకు సారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు వినీల్ తీసుకొచ్చిన సారెను అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించి, ఆయనను సత్కరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

కిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలు..

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణము నందు మాజీ ఎంపీపీ బట్టా రమేష్ ఇందిరమ్మ దంపతుల కుమారుడు బి.ఆర్ కిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం ఆర్భాటంగా నిర్వహించారు. కాటూరు గ్రామానికి చెందిన బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టా రమేష్ తన కుమారుడు వేడుకలను పేదల మధ్య జరుపుకోవడం సంతోషం వ్యక్తం చేశారు, కిరణ్ యాదవ్ 28 వ జన్మదిన వేడుకలు బంధు వర్గాలు స్నేహితులు మధ్య ఆడంబరంగా కేక్ కట్ చేసి, సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు, బాణాసంచా వేడుకలతో, ఈ వేడుకలతో మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. ఎంతోమంది పేదవాళ్ళ ఆకలి తీర్చారు.

విధి నిర్వహణలో హాసన్ పాలకంపెనీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలోని హాసన్ పాలకంపెనీకి చెందిన పాల్ వ్యాన్ డ్రైవర్ పూతలపట్టు పోలీస్ స్టేషన్ సమీపంలో వ్యాన్ ఆపి పరుగు పరుగున ప్రైవేటు ఆసుపత్రి వద్దకు వచ్చాడు. అక్కడికి వచ్చిన వెంటనే డ్రైవర్ కుప్పకూలి మరణించాడు. అక్కడ ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లు పోలీస్ స్టేషన్ కు సమాచారము ఇవ్వగా పోలీసులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి శవపంచనామ నిమితం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తమిళనాడులోని గురువారం డిస్టిక్ ఎస్ఎస్ నన్నూరు బైలాండ్ వరానికి చెందిన మది అలగన్ గా గుర్తించారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్టాఫ్ సెలక్షన్స్‌లో విజేతలుగా శ్రీచైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్టాఫ్ సెలక్షన్ కమీషన్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు విజేతలుగా నిలిచారు. స్థానిక శ్రీరాంనగర్ కాలనీ లోని శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకాళహస్తిలో ఏ పాఠశాలలో లేని విధంగా బ్యాచ్ అనగా సర్వీస్ బ్యాచ్ ను మూడు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అవతరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించబడుతున్న ఈ బ్యాచ్ చాలా వినూత్న మైనది. ఇందులో భాగంగా ఏప్రిల్ 3న బ్యాచ్ విద్యార్థుల కోసం నిర్వహించిన స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (ఎస్ఎస్‌సి) ఆన్‌లైన్ పరీక్షను భారతదేశం మొత్తం ఉన్న 5- బ్యాచ్ విద్యార్థులు రాయగా శ్రీకాళహస్తి బ్రాంచ్-2 కి చెందిన విద్యార్థులు జోన్ లెవెల్ లో అర్హత ను సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి తెలిపారు. విజయాన్ని సాధించిన ఎం.కుషిత రెడ్డి (ఎస్4), పి.సుదీక్ష (ఎస్3), స్నేహ సురేష్ (ఎస్3) లకు అభినందనలు తెలియజేస్తూ, ఇది మా పాఠశాలకు గౌరవదాయకమైన విషయం అని తెలిపారు. వీరి విజయం విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల మార్గదర్శకానికి తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనం అన్నారు. ఎజిఎం సురేష్ మాట్లాడుతూ విజయాన్ని సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, పాఠశాలకి, విద్యార్థులకు మరిన్ని విజయాలు కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బ్యాచ్ కోఆర్డినేటర్ నాగరాజు, ఇన్చార్జ్ థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయ సలహాలు, కార్మిక భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-పలమనేరు: ప్రపంచ కార్మికుల దినోత్సవము సందర్భముగా పలమనేరు పురపాలక సంఘ కార్యాలయము నందు జరిగిన 'మే డే' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి లిఖిత హాజరైనారు. ఈ సందర్భంగా 'మేడే' ప్రాముఖ్యతను గురించి న్యాయ సలహాలు, కార్మిక భద్రత, ఇన్సూరెన్స్ మొదలగు విషయములపై మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ భాస్కర్, సీనియర్ న్యాయవాదులు, మునిసిపల్ కమీషనర్ ఎన్ వి రమణారెడ్డి ప్రసంగించారు. 'మే డే' శుభాకాంక్షలు తెలిపి, కార్మికులచే సివిల్ జడ్జి కేక్ కట్ చేయించి కార్మికులు అందరికీ అల్పాహారము ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ లీగల్ సెల్ సభ్యులు మునిరాజులు, సీనియర్ అడ్వకేట్‌లు పి ఆర్ లోకేష్, మొహిద్దిన్, ఆరీఫుల్లా ఖాన్, మాధవ్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు, మంచి నీటి నిర్వహణ కార్మికులు, విద్యుత్ నిర్వహణ కార్మికులు, ఆఫీస్ సిబ్బంది మరియు మండల న్యాయసేవా సిబ్బంది పాల్గొన్నారు.

నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు: నెలవల సుబ్రమణ్యం

విశాలాంధ్ర-తడ: ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని పాలిస్తూ నవ్యాంధ్ర దిశగా అడుగులు వేయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం తడ ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర రాజధాని ఆవిష్కరణకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన అమరావతి పునః ప్రారంభ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కూటమి నాయకులు పాల్గొననున్నారని, సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి పది బస్సుల్లో ప్రజలు అమరావతికి వెళ్లనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, బొమ్మన పలని, పూడి సెల్వం, జనార్దన్ రెడ్డి, రవి, నీలకంఠ, కాదలూరు చంద్రయ్య, దేశప్పన్ తదితరులు పాల్గొన్నారు.

తడలో ఘనంగా మేడే సంబరాలు

విశాలాంధ్ర-తడ: 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో తడ మండలం లో వాడవాడలా ఎర్రజెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకుని మేడే సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఓ కుమార్ మాట్లాడుతూ ఎర్రజెండా కార్మికుల పక్షపాతి అని, సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిందని, అదేవిధంగా లారీలకు కేసులకు భయపడకుండా కార్మికుల పక్షాన ఎప్పటికీ పోరాడుతూనే ఉంటుందని, తడ మండలంలో అనేక పరిశ్రమలు నెలకొల్పబడినది అయితే కార్మికుల హక్కులు మాత్రం కాల రాయబడుతుందని ఆయన ఆవేదన చెందారు. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, అయితే పరిశ్రమల యాజమాన్యం చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికుల వద్ద ఈ దినం కూడా పని చేయించడం బాధాకరమని, సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ దీనిని గుర్తించడం లేదని ఆయన తెలిపారు. ఈ విషయమై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం సంబంధిత అధికారులకు ఎవరైతే కార్మిక దినోత్సవం రోజు కార్మికులకు సెలవు మంజూరు చేయలేదో వారిపై ఫిర్యాదు చేస్తామని, అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని ఆయన తెలిపారు. తడ మండలంలో కారూరు, కారూరు మిట్ట, పూడి, బోడి లింగాలపాడు తడఖండ్రిగ బజారు సివారులలో ఎర్రజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వెంకటేష్, టి.చెల్లయ్య, ఏ.రాజా, ఆటో కార్మిక నాయకులు ఏడుమలై, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, వీధి వ్యాపార సంఘం నాయకులు లవకుశ పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల పై దాడి చేయడం పిరికిపందల చర్య

విశాలాంధ్ర-పాకాల: రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై ఆంధ్ర రత్న భవన్లో బీజేపీ యువమోర్చా నాయకులు దాడి చేయడం పిరికిపందల చర్య అని పిసిసి మాజీ కార్యదర్శి కలికిరి నారాయణస్వామి పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ అమరావతిలో రాజధాని నిర్మాణం అంటూ ఆంధ్ర ప్రజల ను మోసం చేయడానికి మరలా వస్తున్నారన్నారు. ప్రధానిని నిలదీస్తారనే భయంతో రాజకీయముగా ఎదుర్కొనే దమ్ము లేక ఆంధ్రరత్న భవన్ పైకి వచ్చి షర్మిల పై కోడి గ్రుడ్లు, టమోటాలతో దాడి చేశారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

బలవంతపు భూసేకరణ ఆపాలంటూ
రైతులు ఆందోళన

విశాలాంధ్ర-సత్యవేడు: ఏపీఐఐసీ ద్వారా చేపట్టిన రెండో విడత బలవంతపు భూసేకరణ ఆపాలంటూ కొల్లడం రైతుల పలువురు ఆందోళనకు దిగారు. గురువారం భూ సర్వే చేయడానికి సర్వే బృందం కొల్లడం గ్రామానికి చేరుకోవడం తో రైతులు అడ్డుకున్నారు. దీంతో సర్వే బృందం రాళ్లకుప్పం గ్రామానికి చేరుకుంది. అయితే మళ్లీ భూ సర్వే చేస్తారేమో అన్న అనుమానంతో రైతులు రాళ్ల కుప్పం గ్రామానికి చేరుకుని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సమాచారం అందుకున్న సత్యవేడు ఇన్చార్జి తాసిల్దార్ రాజశేఖర్, శ్రీసిటీ డిఎస్పి పైడేశ్వరరావు తమ పోలీసు బృందంతో కలిసి సంఘటనా స్థలాన్ని చేరుకున్నారు. రైతులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ రైతుల సమస్య లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా ఎల్జి కంపెనీ కోసం ఇక్కడ భూసేకరణకు శ్రీకారం చుట్టారు. దాదాపు 320 ఎకరాలు కేటాయించడానికి ఏపీఐఐసీ సంకల్పించింది. ఇందులో భాగగానే దాదాపు 20 మంది సర్వే బృందం భూసేకరణ చేయడానికి రంగం లోకి దిగారు. ఈ నేపథ్యంలో బలవంతపు సేకరణ ఆపాలం టూ రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పి నాయకులు నిరంజన్ రెడ్డి, టిడిపి మండలా ధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, విజయ శంకర్ రెడ్డి, కాశీ ప్రతాపరెడ్డి, ఆర్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, మురళి నాయుడు, పద్మమ్మ, గ్రామ సచివాలయ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతారు: కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని 3వ వార్డ్, సాలికాలనీ నందు శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని ఆ అప్పుల నుంచి రాష్ట్ర ఇప్పటివరకు కోలుకోలేదని రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఉద్దేశంతోనే హామీల్లో ఒకటైన ఒకటో తేదీ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈరోజు సాయంత్రం లోపు అందరికీ టెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎన్నికల్లో అవ్వాతాతలు ఆదపడుచులు చేసిన సహాయం మరవలేనిదని రెండు మూడు నెలల్లో మరల కొత్త పింఛన్లు ఏర్పాటు చేసి అందరికీ సామాజిక పింఛన్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధరం, మాజీ ఏఎంసీ చైర్మన్ చైర్మన్ పులుకులు రాజేశ్వరరావు, బాచి పట్టణ అధ్యక్షులు మంకు ఆనంద్, తిరుపతి పార్లమెంట్ కారునివాహక కార్యదర్శి అవారి సత్యనారాయణ నాలుగో వార్డు ఇంచార్జ్ దొంతుముని వెంకటరత్నం, 9వ వార్డు ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి లాలాపేట సొసైటీ మాజీ అధ్యక్షులు గొల్లగుంట వెంకట ముని జనసేన పార్టీ నాయకురాలు చాముండి రాధమ్మ, పట్టణ అధ్యక్షుడు రామారావు అనిల్, వెంకటగిరి సీఐ ఏవి రమణ, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మే డే సందర్భంగా భారీ అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: మే డే సందర్భంగా గూడూరు పట్టణంలోని జాతీయ రహదారి కూడలి వద్ద బైపాస్ ఆటో వర్కర్స్ యూనియన్, ఏ.ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, ఏ.ఐ.టి.యు.సి బైపాస్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చలివేంద్రం, భారీ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం, చలివేంద్రం కార్యక్రమాలను గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఏ.ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ మాట్లాడుతూ పోరాటాల తోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం అని పేర్కొన్నారు. సుమారు 800 వందల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు శ్రీనివాసులు, ఉమర్ భయ్, ప్రసాద్, సంధని, మళ్ళీ, సురేష్, శివ మని, రాజేష్, వెంకటేశ్వర్లు, రవి, సురేంద్ర, ఉదయ్, విజయ్, అమర్నాథ్, అంకయ్య, మోహన్, సీనీ, డానియేల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికి గట్టిగా పోరాడండి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలకు ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సత్యవేడు నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ మాజీ జడ్జి దొరస్వామి వైకాపా రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అదేవిధంగా ఎంపీ మిథున్ రెడ్డి పిలుపునిచ్చారు. సత్యవేడు నియోజకవర్గంలో ప్రస్తుత అనేక గ్రామాల్లో వేసవి సందర్భంగా త్రాగు నీటికి ప్రజలు అదేవిధంగా మూగజీవులు ఇబ్బంది పడుతుందని ఆ ప్రాంతంలో పర్యటించి నీళ్లు ఇబ్బంది తలెత్తకుండా చూడమని రాకేష్ కిరణ్ కి తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు ప్రభుత్వం కూలీలు ఇవ్వలేని హీనమైన స్థితికి దిగజారిందని వీటిని కూడా పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాల్లో భూ సమస్య ను ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్కటి కూడా చిత్తశుద్ధిగా అమలు చేయలేదని వీటన్నిటిని అన్ని కోణాల్లో పరిశీలించి ప్రజల పక్షాన మీడియా సహకారంతో గట్టిగా ఎండగట్టి ప్రజల అందరికీ అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది సత్యవేడు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రజలకు ఎదురవుతున్న అనేక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని వైకాపా రాష్ట్ర పార్టీ పూర్తిగా మీ కండగా ఉంటుందని భరోసానిచ్చారు వైకాపా కుటుంబ సభ్యులు ఎక్కడ ఎవరికి ఏ సమస్య ఎదురైనా పరిష్కారానికి వైకాపా రాష్ట్ర నాయకత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్న దొరై డాక్టర్ ప్రసాద్ బాల శేఖర్ అశోక్ బాబు రజిని మురళి గోవిందస్వామి మంజునాథ్ వర్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-పుత్తూరు: నియోజకవర్గం, వడమాల పేట మండలం కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. గురువారం ఉదయం వడమాలపేట ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ స్థానిక మండల నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషను శిక్షణ తరగతులను మండల నాయకులు తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

కార్మికులకు అండ ఎర్ర జెండా

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: అన్ని రంగాలలో పనిచేసే కార్మికులకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తిరుపతి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి అన్నారు. గురువారం మేడే సందర్భంగా దామా నెల్లూరు పంచాయతీ పరిధిలోని డేగవారి కండ్రికలో మాజీ సర్పంచ్ లుక్కు రమణయ్య ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం పోరాటాలకు పురిటి గడ్డని గుర్తు చేశారు. డేగా వారి కండ్రిగ పోరాటాలకు నిలయమని తెలిపారు. బీద బడుగు బలహీన వర్గాలకు అండదండలుగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్రాలలో కార్పొరేట్ వ్యవస్థ పనిచేస్తుందని పేదలు కమ్యూనిస్టుల ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లొకుచలపతి, ఎల్ సుధాకర్ ఎస్కే బాబుల్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్వేటి నగరంలో ఘనంగా మే డే

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం, అమ్మపల్లి క్రాస్ రోడ్ల వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం 139వ మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బడుల ఆయా సంఘం అధ్యక్షురాలు ఎస్ జయ కుమారి, సిఐటియు జిల్లా కార్యదర్శి గోవిందస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు వసంతరాయులు ఆధ్వర్యంలో కార్వేటి నగరం బస్ స్టాప్ వద్ద సిఐటియు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చాక్లెట్లు పంపిణీ చేశారు. జయ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షులు కుమార్, కార్మికులు శ్రీనివాసులు, రమేష్ బాబు, నాగమ్మ, మల్లికా, నిర్మల కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సు ఢీకొని సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-పుంగనూరు: ప్రైవేటు బస్సు ఢీకొని ఒక యువకుడు మృతి చెందిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పుంగనూరు పట్టణం పలమనేరు రోడ్డులో గల ఓం శక్తి ఆలయ సమీపంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో అండిగానిపల్లి గ్రామానికి చెందిన కేశవ కుమారుడు రవితేజ (24) సాఫ్ట్వేర్ ఇంజనీర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది.

అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దామని పలు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు గురువారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూతో పాటు టీడీపీ, జనసేన, వైసీపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మే డేను పురస్కరించుకుని కార్మిక జెండాలు ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 139వ మే డే ను కార్మిక వర్గం దేశవ్యాప్తంగా దీక్షా దినంగా నిర్వహించుకుంటోందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని పాలకులు కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లుగా మార్చార న్నారు. లేబర్ కోడ్ లు పార్లమెంటులో ఆమోదం పొందటానికి వైసీపీ, టీడీపీ మద్దతు ప్రకటించడం బాధాకరమన్నారు. 139 ఏళ్ల కిందట పని గంటల కోసం కార్మిక వర్గం సాగించిన పోరాటం, వారు చేసిన బలిదానాలు, త్యాగాలను అపహాస్యం చేసే రీతిలో మోదీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వ్యతిరేకిస్తూ ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆధ్వర్యంల, రైతు సంఘాల మద్దతుతో సమ్మె జరగనుందన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి వద్ద ఆటో అంబులెన్స్ యూనియన్, జయ రామరావు వీధి మున్సిపల్ యూనియన్, పౌరసరఫరాల గోదాము, ఊరందూరు ఆటో స్టాండ్, విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, హాస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్ వారు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి, ఏఐటీయూసీ అధ్యక్షులు మురళి, ప్రజానాట్యమండలి నియోజకవర్గం అధ్యక్షులు చారుశీల, ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి మునిచందు, అయ్యప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి గ్రామీణ మండలంలో మించల శికుమార్ ఆధ్వర్యంలో మే డే వేడకలు చేశారు. ఇందులో భాగంగా అమ్మపాళెం, భగత్ సింగ్ కాలనీలో జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, ఎల్లమ్మ, సుజాత, బత్తెమ్మ, బుజ్జమ్మ, రమేష్, దేవా, పోలయ్య, రాజేశ్వరి, సుబ్బమ్మ, నాగభూషణమ్మ, భగత్ సింగ్ కాలనీ రాజయ్య, వినాయక, పెంచలయ్య, శివ తదితరులు పాల్గొన్నారు. మే డేను పురస్కరించుకుని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి శివకుమార్, తోట గణేష్, పేట చంద్రశేఖర్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, వెంకటరమణ యాదవ్, జ్యోతీరామ్, సురేష్, శీను, లక్ష్మణ్, దినేష్, గురవయ్య, మణి తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గల షాదీమహల్ లో టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజాద్ భాషా ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షాకీరాలీ హాజరయ్యారు. యూనియన్ నేతలు జయ, మహేష్, మోహన్, టీడీపీ నేతలు షఫీ, గోపీనాథ్, వాసునాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ భవన్ లో మే డే వేడుకలు పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్, టీఎన్ టీయూసీ పట్టణ అధ్యక్షుడు అల్లం రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్, ఆటో కార్మికులతో కలసి కేక్ కట్ చేశారు. రేణిగుంట పట్టణంలో జరిగిన మే డే వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. కార్మికులు లేకుండా ఏ రంగం అభివృద్ధి చెందదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్రరెడ్డి, శంకర్, నగేష్, తేజ పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ యూనియన్ గౌరవాధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. కార్మిక వర్గాన్ని కార్పొరేట్ సంస్థలు దోచుకోకుండా పటిష్టమైన చట్టాలు అమలు చేసే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసీరెడ్డి, నరసింహులు, జీపీ ఆచార్య, మాధవాచారి, కుప్పయ్య, లింగమూర్తి, శివప్రసాద్, టీఎల్ మూర్తి, స్వర్ణమూర్తి, వేలూరు రమేష్, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు నాయుడు ధ్యేయం

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-తడ: ఆంధ్ర ప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ధ్యేయం గా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని సూళ్లూరు పేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. గురువారం తడ గ్రామంలో వృద్ధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల 1వ తారీఖు నే పింఛన్లను పంపిణీ చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే దక్కుతుందని ఎన్నికల ప్రచార సమయంలో మూడు నెలల పింఛన్లను ఒకేసారి ఇచ్చిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు .జూన్ నెల నుండి తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందజేయనున్నారని, ఇదే తరహాలో మహిళలకు ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇవ్వనున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో తీసుకెళ్తూ పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని మార్చనున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురళి రెడ్డి బొమ్మన పలని, కాశి శెట్టి, రవి రెడ్డి, పలని వేలు, ఎదుమలై, దేశపన్ భాస్కర్ చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మే డే దినోత్సవంలో ఆటో కార్మికులు

విశాలాంధ్ర-పూతల పట్టు: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం ఐరాల మండల కేంద్రంలో మేడే వేడు కలు ఇండియన్ ఆటో డ్రైవర్ ఘనముగా నిర్వహించారు. ఎస్ ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఐరాల ఆటో డ్రైవర్ అధ్యక్షులు మన్యం శివ మాట్లాడుతూ మేడే సందర్భంగా కార్మికుల దినోత్స వాన్ని మా ఆటో యూనియన్ తరపున ఘనముగా నిర్వహిం చాము. రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలను సురక్షిత ముగా గమ్యస్థానానికి చేరుస్తున్నాము. మా యూని యన్‌కి ప్రభుత్వం తరఫున మాకు రావలసిన పథకాలను డ్రైవర్లకు ఇన్సూరెన్స్‌ను మరియు ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్. ఈ కార్యక్ర మంలో చిత్తూరు జిల్లా ఏఐటీయూసీవైస్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, చంద్రబాబు, జాఫర్, శివయ్య, ధనం జయ, రామచంద్రయ్య, ఖాదర్బాషా, నారాయణ, మోహన్ రెడ్డి యువరాజులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో నగరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు: వడమాలపేట తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే రూ.4000 లు గా పెంచి ఫించన్ పంపిణీ చేస్తామని చెప్పి మాట నిలబెట్టు కుని ప్రతి నెల ఒకటో తారీఖున ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం మే ఒకటవ తేదీ కావడంతో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఉదయం వడమాలపేట చేరుకొని వృద్ధాప్య, వితంతు, ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఫించన్ లు పంపిణీ చేశారు. సుమారు 90 వేల మంది ఫించన్ తీసుకుంటున్న పేద భర్తలు మరణించగా వారి స్థానంలో భార్యలకు ఫించన్ లు పంపిణీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కిషోరీ బాలిక వికాసం వేసవి శిక్షణ గోడ పత్రికను విడుదల చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: కిషోరీ బాలిక వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యవంతులు చేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుఅయ్యేలా అన్ని శాఖలు సమర్థవంతంగా పని చేయవలెనని తెలిపారు. మే 2 నుంచి జూన్ 10 వరకు వివిధ అంశములు పైన మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్, మొదలగు వారు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమఅధికారిణి వసంత బాయి, సిడిపిఓ శివ శంకర్, మిషన్ వాత్సల్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక స్వయం సమృద్ధి కోసమే మహిళలకు టైలరింగ్లో శిక్షణ

విశాలాంధ్ర-సత్యవేడు: ఆర్థిక స్వయం సమృద్ధి కోసమే మహిళలకు టైలరింగ్లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు.గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్, మండల పరిషత్ ఇంజనీర్ ఇబ్రహీంఖాన్, కుట్టు మిషన్ల శిక్షణ జిల్లా కోఆర్డినేటర్లు పద్మ,సుమతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ పేదరికం పోగొట్టి మహిళల జీవన నాణ్యతను పెంపొందించడానికి టైలరింగ్ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఇది ఎక్కువ ఆదాయం సంపాదించడంతోపాటు మహిళల ఆర్థిక స్వతంత్రతకు బాటలు వేస్తుందన్నారు. ప్రధానంగా మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.కుట్టు మిషన్ శిక్షణ జిల్లా కోఆర్డినేటర్ పద్మ మాట్లాడుతూ మూడు నెలలపాటు టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో 80 రోజులు శిక్షణకు వచ్చిన వారికే ఉచితంగా కుట్టు మిషన్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అంతకు మునుపు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, స్థానిక టీడీపీ నేతలతో కలిసి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం జ్యోతిని వెలిగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదనంతరం కుట్టు మిషన్లో కూర్చొని కుట్టు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురళి (చికెన్ చిన్న),శశిమోహన్ నాయుడు, జడేరిబాబు, శివానందం, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, వెలుగు సిసి శివకుమార్, ఉపాధి ఏపీవో విజయ భాస్కర్, రెవిన్యూ ఆర్ఐ సురేష్, కుట్టు మిషన్ శిక్షకులు రాజారాణి, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడ్డ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్రపాకం చెరువులో గురువారం ఉదయం ఓ మృత దేహం బయటపడింది. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, శవాన్ని చెరువు నుండి వెలికితీయగా తణపల్లికి చెందిన మునిరత్నం (40)గా స్థానికులు గుర్తించారు. మద్యం అలవాటు వున్న మునిరత్నం చెరువుకట్టమీద వున్న ఓ బండపై కూర్చుని అతిగా మద్యం సేవించి ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదవసాత్తు కాలు జారి చెరువులో పడియుంటాడన్న అనుమానం స్థానికుల నుంచి వ్యక్తమవుతోంది. కుటుంబ కలహాలు, అప్పుల బాద వంటివి ఏమీ లేకపోవడం, అతిగా మద్యం సేవించే అలవాటు ఉండటంతో పోలీసులు కూడా గ్రామస్తుల మాటలను ఏకీబవించి మృత దేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తిరుచానూరు సీఐ సునీల్కుమార్ ఘటనా స్థలిని పరిశీలించి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారంలో ఒకరోజు ఉచిత ఆటోప్రయాణం

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు శంకరగిరిజనకాలనీ వాసులకు వారంలో ఒకరోజు , గురువారం గూడూరు రైల్వే స్టేషన్ వరకూ ఉచితంగా ఆటో ప్రయాణం వెసులుబాటు ను , పీపుల్స్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్వాహకులు పోతుగుంట మల్లికార్జున రావు ఏర్పాటు చేశారు. సభ్యులు చిల్లకూరు అరుణ్ బాబు, పోతుగుంట విజయమ్మ, దక్షాది ఏసుదాసు, గిరిజన కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు సాధనే లక్ష్యం

విశాలాంధ్ర-వి.కోట: అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం బోర్డు సాధించేందుకు కృషి చేయనున్నట్లు మండల హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మేడే ను పురస్కరించుకుని మండలంలోని హమాలీల ఆధ్వర్యంలో ఘనంగా 132 వ మే డే సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంకోసం హమాలి కార్మికుల కు ప్రత్యేక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. చైతన్య మండల హమాలీల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మే డే ర్యాలీ లో పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్ నుండి వైఎస్సార్ సర్కిల్ వరకు సాగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ హమాలి కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షులు సంపత్, జిల్లా కార్యదర్శి తంగరాజ్, మండల కార్యదర్శి అరుణ్, నాయకులు దాము, స్వామినాదన్, భాస్కర్ పాల్గొన్నారు.

నేటి నుండి కావమ్మ - మారయ్య తిరునాళ్ళు మహోత్సవం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పాతపేట కావమ్మ గుడి వీధిలో వెలిసి ఉన్న కావమ్మ దేవాలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులు కావమ్మ మారయ్య మహోత్సవ తిరునాళ్ళు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త గుడి బోయిన లక్ష్మి తులసి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం చంద్రగిరిలో నిర్వహించే ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం అభిషేకం, పూజ, ఆరాధనతో మొదలై రాత్రి 10 గంటలకు రఘురాం బృందంచే బుర్ర కథ కాలక్షేపం, కావమ్మ మారయ్యల వివాహ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం రాత్రి అన్నదానం, ఊరేగింపు, బుర్రకథ, సారె పంచుట కార్యక్రమం, చివర రోజైన ఆదివారం అన్నదానం బుర్రకథ అనంతరం అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందని అగ్నిగుండ ప్రవేశం ప్రవేశం చేయదలచుకొన్న వారు ప్రవేశ రుసుం రూ.50 చెల్లించి ఆదివారం సాయంత్రం 6.0 గంటల నుండి కంకణం కట్టుకోవాలని ఆలయ ధర్మకర్త గుడి బోయిన లక్ష్మి తులసి, కోశాధికారి రంగు ధనలక్ష్మి రాజేంద్ర ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఓటేరులో నిరుపేదల గుడిసెల తొలగింపు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం ఓటేరు పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడకు చేరుకుని తొలగించారు. పద్మావతీపురం లెక్కదాఖలా సర్వే నంబరు 246లో ఓటేరు పంచాయతీ పరిధిలో పనిచేసే కార్మికులు తమకు ఇళ్లస్థలాలు లేవని అక్కడ గుడిసెలు వేసుకునేందుకు ప్రయత్నం చేశారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో అక్కడకు చేరుకుని అనధికారికంగా వేసుకున్న గుడిసెలను గురువారం సాయంత్రం బలవంతంగా తొలగించారు. భూ ఆక్రమణ దారులు కోట్లు విలువైన భూముల్లో శాశ్వత కట్టడాలు కడుతున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు పేదలు జానెడు స్థలంలో గుడిసెలు వేసుకుంటే పోలీసులను అడ్డుపెట్టి తొలగించడం పట్ల స్థానికుల్లో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆదర్శ పాఠశాల ప్రవేశ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులు

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రొంపిచెర్ల ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపల్ సరళ అన్నారు. ఆమె గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రవేశాలకు 99 మంది విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అయితే 82 మంది పరీక్షలు రాయగా వారిలో 75 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. 100 మార్కులకు గాను పుంగనూరు చెందిన విద్యార్థి చీత నందిత రెడ్డి 82 మార్కులు సాధించారు .పవన్ శ్రీ 76 మార్కులు, హర్షద్ బాషా 75 మార్కులు, కేతన్ కుమార్ రెడ్డి 74 మార్కులు, భరత్ సాయి, సోమశేఖర్ 70 మార్కులు సాధించారని తెలిపారు. ఓసి ,బీసీలకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 25 మార్కులు కట్ ఆఫ్ మార్కులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా అందజేస్తామన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాకాలలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-పాకాల: ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే వేడుకలను గురువారం పాకాల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా అమ్మ ఆటో స్టాండ్ వద్ద ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎం.ప్రకాష్ అధ్యక్షతన మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ పతాకావిష్కరణ చేసి మే డే గురించి వివరించారు. మే డే సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు ఆటో కార్మికులకు వాహన మిత్ర 15000 ఇవ్వాలని, ఈ చలానాలను నిలుపుదల చేయాలని, పెన్షన్ ఈఎస్ఐ పిఎఫ్ తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు 35000 ఇవ్వాలని అలాగే ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ నిధులను విడుదల చేయాలని పెండింగ్ క్లెయిమ్లను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రహీం, కే.ముషీర్, పురుషోత్తం, అన్నయ్య, ఖాదర్, ఆంథోనీ, సునీల్, సాహిర్, రుద్రపతి, నాని, షారుక్, ఢిల్లీ బాబు, గణేష్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చింతవరంలో ఉచితఖత్నా

విశాలాంధ్ర-చిల్లకూరు: చింతవరం గ్రామంలో గురువారం ముతవల్లీ కమిటీ అధ్యక్షులు ఎండి.అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా ఒడుగుల కార్యక్రమం జరిగింది. ఖత్నా కార్యక్రమం నిర్వహణకు వేదికను, ఏర్పాటు చేసిన చింతవరం రేస్ స్కూలు ప్రెసిడెంట్ యెల్లసిరి బాలచెన్నయ్య ప్రిన్సిపాల్ గుమ్మడి సుబ్బయ్యలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఎండి. జిలాని, యేరూరు మహబూబ్ బాషా, మోమిడి జిలాని బాష, అమీరుద్దీన్ , అలీఖాన్, షబ్బీర్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ క్వార్టర్స్ కాలనీలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ కాలనీలో పలువురు లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పింఛన్లు పంపిణీ చేశారు.గురువారం ఉదయం ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ మునిరవి కుమార్ పర్యవేక్షణలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పింఛన్ల సొమ్మును అందించారు. టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివంతో కలిసి ఆయన 18 మందికి పింఛన్ల సొమ్ము అందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ రెండవ గేటు సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఇతని వయసు 30-35ఏళ్ల మధ్య ఉంటుందని శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి తెలిపారు. మృతుడు నలుపు రంగు లోయర్, బ్లూ, లేత పచ్చ రంగు గదులు కలిగిన షర్ట్ ధరించి ఉన్నాడు. ఇతకి బేల్దారు పని వలన జీనం సాగిస్తున్నట్లు సీఐ గోపి అభిప్రాయపడ్డారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు 9440796762, లేదా 9849718530 ఫోను నంబర్లకు తెలియచేయాలని ఆయన కోరారు.

కేంద్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు :తుపాకుల

విశాలాంధ్ర-వెంకటగిరి: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగాజన గణనతోపాటు కుల గణన సర్వే చేపడుతున్న నిర్ణయం ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నామని తుపాకుల వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి అఖిలభారత సంచార జాతుల అభివృద్ధి మండలి ఆంధ్రప్రదే తెలిపారు. కుల గణన సర్వే ద్వారా అత్యంత వెనుకబడిన సంచార కులాలకు చెందిన వారు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజికంగా అభివృద్ధి చెందుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది సర్వే చేయుట ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ధి చేకూరుతుందన్నారు.

భవన కార్మికులకు అన్నదానం ఏర్పాటు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం నారాయణవరం మండలం భువన కార్మికులు పెద్ద ఎత్తున మేడే జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి సిదం శెట్టి చంద్ర బాబు పాల్గొన్నారు. సిపిఐ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. భవన కార్మికులు మే డే రోజున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.దాదాపు 300 మందికి అన్నదాన చేశారు. మండల పార్టీ అధ్యక్షులు బాబు మేస్త్రి చేనేత కార్మికులు దాము మండల సహాయక కార్యదర్శి టికె వెంకటేష్ చిరంజీవి శేఖర్ నాగార్జున శేషాద్రి పాల్గొన్నారు.

ఎఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగమణి

విశాలాంధ్ర-చంద్రగిరి: సాధారణ బదిలీల్లో బాగంగా అలిపిరి పోలీస్టేషన్‌లో పని చేస్తున్న మహిళా ఎఎస్ఐ చంద్రగిరికి బదిలీపై వచ్చారు. గతంలో చంద్రగిరిలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, మహిళా ఎఎస్ఐగా సుమారు 7 సంవత్సరాలు పనిచేసిన నాగమణి అలిపిరికి బదిలీపై వెళ్లి అక్కడ 6 సంవత్సరాలు విధులు నిర్వహించారు. తిరిగి చంద్రగిరి స్టేషన్ కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ చంద్రగిరిలో తనకున్న అనుభవంతో పై అధికారుల ఆదేశాలు అనుసరిస్తూ శాంతి భద్రతలు కాపాడుతా నన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళల రక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

మాజీ సర్పంచ్‌కి నివాళులర్పించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మండల పారవోలు గ్రామ పంచాయతీకి చెందిన మాజీ వైఎస్సార్సీపీ సర్పంచ్ పుల్లూరు కృష్ణారెడ్డి మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పారవోలు గ్రామపంచాయతీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కార్మికుల దినోత్సవం, అన్నదానం నిర్వహించిన ఏపీపి

విశాలాంధ్ర-వెంకటగిరి: మే డే సందర్భంగా వెంకటగిరిలో కార్మికుల ర్యాలీలో ముఖ్య విశిష్ట అతిథిగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ పాల్గొన్నారు. కార్మి కులకు భారత రాజ్యాంగం పట్ల కార్మికచట్టాల పట్ల అవగాహన కల్పించారు. తదనంతరం మధ్యాహ్నం ఫణి పవర్ ఫిట్నెస్ జిమ్ నందు కార్మికులకు, కష్టజీవులకు చికెన్ బిర్యానిని, సుమారు 500 మందికి పంపిణీ చేశారు. ఫణి పవర్ ఫిట్నెస్ జిమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో వెంకటగిరి స్వామి వివేకానంద యువసైన్యం సభ్యులు పాల్గొన్నారు. కార్మిక చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ అన్నారు.

నెలబల్లి-రెట్టపల్లి లో ఎర్రజెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలో గురువారం మండలకార్యదర్శి గుండాల రమేష్ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించారు. నెలబల్లి-రెట్టపల్లి సిపిఐ కార్యదర్శి చెన్నూరు రఘురామయ్య ఆద్వర్యంలో నెలబల్లి గ్రామంలో అరుణపతాకాన్ని ఎగురవేశారు. సిపిఐ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పేదలకు , బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా ఉంటుందని రఘురామయ్య ప్రకటించారు.

గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాల సలహాదారునికి 'ఏకడెమిక్ అడ్వైజర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాల సలహాదారుడు పొన్నన వేంకట రమేష్ కు అరుదైన గౌరవం దక్కింది. ఏప్రిల్ 30వ తేదీన, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎడ్యుకేర్ వ్యవస్థాపకుడు మరియు సీఈవో అయిన శ్రీ పి. వెంకట రమేష్ విశ్వ విద్యా సమ్మేళనం 2025 లో 'ఏకడెమిక్ అడ్వైజర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం న్యూఢిల్లీలోని హోటల్ ది పార్క్ లో ఏషియా టుడే మీడియా సంస్థ నిర్వహణలో జరగగా, ఇండియా టుడే టెలివిజన్ ద్వారా ప్రసారం చేయబడింది. ఈ సభకు భారత ప్రభుత్వ జల శక్తి మంత్రి రాజభూషణ్ చౌదరి, ఫిజీ దేశ హై కమిషన్ కౌన్సిలర్ నిలేష్ కుమార్, ఢిల్లీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రమేష్ పరిశోధన ఆధారిత కార్యక్రమాలు, అధ్యాపకుల అభివృద్ధి శిబిరాలు, అకడెమిక్ పబ్లిషింగ్ మరియు మేధస్సు స్వత్తు సేవల ద్వారా విద్యా రంగానికి విశేష సేవలందించినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఎడ్యుకేర్ సంస్థ ద్వారా ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇంకా ఆరు రాష్ట్రాల్లో ఉన్న విద్యాసంస్థలకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈ గుర్తింపు మా బృందం విద్యా రంగాన్ని ఆధునీకరించేందుకు చేస్తున్న కృషికి నిదర్శ నం. రాబోయే తరాలకు అనుకూలంగా విద్యా సంస్థలను తీర్చి దిద్దడం,ప్రయో జనక రమైన పరిశోధనను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని తెలిపారు.విద్యా రంగానికి చేసిన సేవలతో పాటు, 50 మందికిపైగా విద్యా ర్థులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌లోని మన్యం జిల్లాలో మూడు గ్రామాలను

దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రమేష్ సేవలు దేశవ్యాప్తంగా విద్యా ప్రమాణాల పెంపుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం గ్రిలక బ్రహ్మయ్య, సి. శ్రీనివాస బాబా, శ్రీ మద్దులూరి మాల కొండయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ మరియు అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పుత్తూరు పట్టణంలో ఘనంగా 139మే డే ఉత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలో ఏఐటియుసి పుత్తూరు పట్టణ కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద అమలి వర్కర్స్ గేటు పుత్తూరుదగ్గర ఆటో వర్కర్స్ టాక్సీ వర్కర్స్ మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించుకున్నారు మేడే సందర్భంగా పథకావిష్కరణ చేసి కేక్ కట్ తో పాటు మజ్జిగ ప్యాకెట్లు పంచారు కార్యక్రమం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రామ చంద్రయ్య సిపిఐ పార్టీ పుత్ర పట్టణ కార్యదర్శి డి.మహేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు లేబర్ చట్ట ప్రకారం 8గం" ల పని దినాలు కల్పించాలని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ నీ పర్మనెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్ కార్మికులను ప్రభుత్వ వర్కర్లుగా గుర్తించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు లో ఉన్న పెన్నింగ్ లో ఉన్న క్లెయిమ్స్ క్లియర్ చేయాలని 139 మే డే స్ఫూర్తితో మరెన్నో ఉద్యమాలు కార్మికులను హక్కులను కాపాడు కోసం కార్మికులు బిగించాలని పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు విజయ్ కుమార్, ముని, మోహన్, గోపి ఆటో యూనియన్ అధ్యక్షులు మనీ , శ్రీరాములు, రవి, హమాలి వర్కర్స్ రమణ ముని, అంకయ్య, బాలాజీ, టాక్సీ వర్కర్స్, గిరి షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో మే డే కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో ఎర్ర జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది. మే డేను అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అనంతరం ఉగ్రవాదుల దాడులు మృతి చెందిన వారికి నివాళులర్పించారు. కార్మికులకు అరటి పండ్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు చొక్క లింగం, వి.ఎస్.పురం గ్రామస్తులు కృష్ణయ్య, వెంకట కృష్ణయ్య, చంద్రమ్మ, గిరిజనులు పాల్గొన్నారు.

రాయితీపై రైతులకు అధునాతన వ్యవసాయ పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రైతులకు అధునాతన వ్యవసాయ పనిముట్లను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 50 శాతం రాయితీపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి తదితరులు రైతులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో రైతులకు ఆధునిక సాగు పరికరాలను 50 శాతం రాయితీపై పంపిణీ చేయడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగి పోతున్నందున రైతులకు కాస్త ఊరట లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామే గౌడు, తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నకృష్ణ , గంటలప్ప గౌడు, వ్యవసాయ శాఖ అధికారిణి అమృత, పాల్గొన్నారు.

వెంకటగిరిలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకట గిరి మున్సిపాలిటీ ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షులు కల్లూరు జాన్ జెండా ఎగరవేసి అనంతరం వారు మాట్లాడారు 139 వా జెండా ఆవిష్కరణ సందర్భంగా అనేకమంది ప్రాణాలు త్యాగపరితమే ఎర్రజెండా కార్మిక హక్కుల సాధన కొరకు నాటి నుంచి నేటి వరకు పోరాడుతూనే ఉంది 1889 లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే రోజు అని నిర్ణయించడం అయింది అంటూ వెంకటగిరి మున్సిపల్ కార్మికుల సమస్యలు చెత్తకుప్పలాగా పేర్కొనే ఉన్నాయి. ఏ అధికారి వచ్చిన కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రస్తుతం కార్మికులకు 9 నెలలు ఎరియర్స్ బకాయిలు ఆగి ఉన్నాయి. శానిటేషన్ కార్మికులకు చెప్పులు బట్టలు, కొబ్బరినూనె తదితర పరికరములు ఇవ్వాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగం లో పనిచేస్తున్నటువంటి వారికి వారాంతపు సెలవులు లేవు ఎనిమిది గంటల పని చేయకుండా ఇష్టమొచ్చిన పద్ధతుల్లో పని చేపిస్తున్నారు. ఇది సరైన విధానం కాదు అంటూ శానిటేషన్ వర్కర్ల పై అధిక పని భారం వేస్తున్నారని వారు మాట్లాడారు. ఈపీఎఫ్ బకాయిలు 30 లక్షలకు పైగా స్వాహా చేశారంటూ కార్మికులకు నేటికీ పూర్తిస్థాయిలో ఈపీఎఫ్ చెల్లించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు. కే నాగేశ్వరరావు. చేమూరు శ్రీను, నరేష్, వేణు. నాగార్జున, జి.రవి, లక్ష్మి సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి పి.బాలకృష్ణ, రైతు కూలీ సంఘం నాయకులు రమణ. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు. జయ కృష్ణ. స్ట్రీట్ వెండర్ యూనియన్ నాయకులు. నరసింహులు. మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణీ రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గురువారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరామాపు హేమ కుమార్ రెడ్డి, కటికాల శ్రీనివాసులు, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల బాలిక పాఠశాలలో దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-గూడూరు: 2025-26 విద్య సంవత్సరాలకు గాను గూడూరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులం బాలికల పాఠశాల(ఇంగ్లీష్ మీడియం)కు ప్రవేశ దరఖాస్తు షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని ప్రిన్సిపల్ మేరీ ప్రియాత తెలియజేశారు. దీని ప్రవేశం కొరకు కేవలం ఎస్టి యానాది ఎరుకల కులములకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అని తెలిపారు. పాఠశాలలో ఉన్న ఖాళీలు కన్నా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన యడల అభ్యర్థుల ఎంపికను ఐటీడీఏ డిటిడబ్ల్యూఏ ప్రాజెక్టు అధికారి సమక్షంలో లాటరీ పద్ధతిలో జరుగునని ఆమె తెలిపారు. ప్రవేశ దరఖాస్తు విషయంలో ఎటువంటి సందేహాలు ఉన్న ప్రిన్సిపల్ ను సంప్రదించాలని అలానే 6305315540, 9381646790 నెంబర్లు ద్వారా అయిన సంప్రదించొచ్చని తెలిపారు.

ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.17 లక్షలు విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: హైదరాబాద్‌కు చెందిన వారాహి చలన చిత్రం వ్యవస్థాపకుడు, సినీ నిర్మాత సాయి కూరపాటి ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ విరాళాన్ని భక్తులకు మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు ఉపయోగించాలని దాత కోరారు.

తిరుమలలో అదనపు ఈవో తనిఖీలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న కొబ్బరికాయలు విక్రయ కేంద్రం, టీటీడీ ప్రచురణల విక్రయ కేంద్రం, డాలర్ల విక్రయ కేంద్రాలను గురువారం ఉదయం టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తనిఖీ చేశారు. ముందుగా అఖిలాండం వద్ద ఉన్న కొబ్బరికాయలు విక్రయ కేంద్రంలో తనిఖీలు నిర్వహించి కొబ్బరి కాయల సైజును పరిశీలించారు. కొబ్బరి కాయల విక్రయంపై భక్తుల అభిప్రాయాలను ఆరా తీశారు. అనంతరం టీటీడీ ప్రచురణల విక్రయ కేంద్రానికి చేరుకున్న అదనపు ఈవో స్టాక్ ను పరిశీలించారు. అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తుల విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా టీటీడీ డాలర్ల విక్రయ కేంద్రానికి చేరుకుని డాలర్ల విక్రయం పరిశీలించారు. అమ్మకాలపై వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీజీవో సురేంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు గూడూరు విద్యార్థి

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు గూడూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దీపిక ఎంపికైనట్లు పాఠశాల హెచ్.ఎం మాధవి లక్ష్మి పేర్కొన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లా కావలి మండలంలోని తుమ్మల పెంట బీచ్ వద్ద జరిగిన మహిళల బీచ్ కబడ్డీ పోటీల్లో పాల్గొని, ప్రథమ స్థానంలో నిలిచిన దీపికను రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మే 3 నుండి 6వ తేది వరకు కాకినాడలో జరిగే 12వ అంతర జిల్లాల బీచ్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటుందన్నారు. క్రీడాకారిణి కి మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారం అందిస్తుంది. పాఠశాలలో విద్యార్థిని హెచ్.ఎం మాధవి లత, పి.డి విజయ లక్ష్మి తదితరులు ఘనంగా సన్మానించారు.

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణా మూర్తికి గురువారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో..

ఉద్యోగ కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కండి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు

విశాలాంధ్ర-పుత్తూరు: 139 మే డేను పురస్కరించుకుని విజయపురం మండలంలో ఎర్ర జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు రవి ఏసు పాదం మధ్యాహ్నం భోజనం పథకం జిల్లా సహాయ కార్యదర్శి పరిమళ నాయకత్వంలో జండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ అనేకమంది ప్రాణ త్యాగం చేసి కార్మిక వర్గానికి అనేక చట్టాలను తీసుకొని రావడం జరిగింది 8 గంటల పని విధానాన్ని అమలు పరచడం జరిగింది 1920లో భారత దేశంలో కార్మిక సంఘం ఏర్పాటు అయిన తర్వాత మేడే కార్యక్రమాన్ని భారత దేశంలో కూడా అంతర్జాతీయ స్థాయిలో కార్మికులతో పాటు మనదేశంలో చేసుకొనుచున్నాము. కానీ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని ఈరోజు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కు సంస్థలు అనుకూలంగా మారుస్తూ కార్పొరేట్ సంస్థలకు కాపలాగా ఉన్నది. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కనీస వేతనాలు కార్మికుల అమలుపరచకుండా ఉద్యోగ భద్రత లేకుండా ఈరోజు కార్మిక వర్గం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మహిళా కార్మికులకు జీతం పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో ఇచ్చిన ఆమె ప్రకారం కార్మికులకు జీతాలు పెంచి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాలకు యావత్ కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు రవి ఎస్ పాదం మధ్యాహ్న భోజనం పథకం కార్యదర్శి పరిమళ నాయకులు సాలీన భువన లతా లక్ష్మి ముని లక్ష్మి ఆశా గ్రీన్ అంబాసిడర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏఎస్ఆర్ సెమినార్ క్రికెట్ టోర్నమెంటును సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ లాంచనంగా ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు భారీ గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దేహదారు డ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలవి రఘు, బొమ్మన పలని, చంద్రయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రవి రెడ్డి, దేశప్పన్ సుందర్రావు శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో ప్రారంభమైన

శ్రీ అగస్తీశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 7.30 నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నుండి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ప్రతి రోజు రాత్రి 7.30 గంటలకు స్వామివారు వాహనసేవపై విహరించనున్నారు. మే 2వ తేదీ సింహ వాహనం, 3న హంస వాహనం, 4న శేషవాహనం, 5న నంది వాహనం, 6న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 7న రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. 8న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వవాహన సేవ జరుగనున్నాయి. రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. 9న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజస్వామివారికి అభిషేకం, వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వరస్వామి దర్శనమిస్తారు. 10వ తేదీ ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కైలాసకోనలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ కోలాటం, ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీ రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నాగరాజు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ చరిత్ర :ఆలయ చరిత్రను పరిశీలిస్తే నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ శ్రీ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా బాణపట్టమును అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ఠ చేసి పూజించినందువల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చినట్లు తెలుస్తోంది.

వేసవి రద్దీ దృష్ట్యా తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల్లో మార్పు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: వేసవి సెలవులు వారాంతంలో భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తున్నారు దీంతో టీటీడీ దర్శనా వేళల్లో మార్పులు చేసింది బ్రేక్ దర్శన సమయాలను నిన్నటి నుంచి ప్రయోగాత్మకంగా మార్పు చేసి అమలు చేస్తున్నారు అదే సమయంలో ఏ కోట దర్శనం ఎప్పుడో టీటీడీ సృష్టిత ఇచ్చింది సామాన్య భక్తులకు మరో అరగంట దర్శన సమయం పెరిగింది తిరుమల శ్రీవారి విఐపి బ్రేక్ దర్శనాల మార్పు నిన్న గురువారం నుంచి అమల్లోకి వచ్చింది గతంలో విఐపి బ్రేక్ దర్శనాల ఉదయం 5:30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి అయితే రాత్రి వేళల్లో కంపార్ట్మెంట్‌లో వేచి ఉండే భక్తులకుత్వరగా దర్శనం చేయించాలని ఉద్దేశంతో గతంలో విఐపి బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శనాల భక్తులకు మాత్రం ఉదయం ఎనిమిది గంటల నుంచి పది గంటల లోపు దర్శనం చేయిస్తున్నారు ఇంకా రెండవ నైవేద్యం గంట అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రోటోకాల్ రెఫరల్ శ్రీవాణి ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు దాదాపు మధ్యాహ్నం 1:00 వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి క్యూలైన్లో ఉన్న భక్తులకు మేలు చేసే సే విధంగా ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలు చేయాలని తీర్మానాన్ని ఆమోదించింది. ఇందులో భాగంగా పాత పద్ధతులు బ్రేక్ దర్శనాలను ప్రవేశ పెట్టేందుకు టీటీడీ సిద్ధమయ్యింది ప్రోటోకాల్ రెఫెరల్ జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7:30 గంటల లోపు పూర్తిచేసి తర్వాత వీలైనంతమంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10:15 గంటల నుంచి 11:30 గంటలలోపు శ్రీవాణి టిటిడి ప్రస్తుత రిటైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఇక సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలను నిన్నటి నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించునుంది. టిటిడి తీసుకున్న నిర్ణయం మేరకు ఉదయం 5:45 ప్రోటోకాల్ దర్శనం అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత ఉదయం 6:30 గంటలకు రెఫెరల్ ప్రోటోకాల్ కుఅనుమతి ఇస్తారు ఇక హృదయం ఇక హృదయం ఆరు గంటల ఇక ఉదయం 6:45 జనరల్ బ్రేక్ దర్శనం మొదలవుతుంది ఉదయం 10 :15 శ్రీవాణి ఆఫ్ లైన్ ఆన్ లైన్ దర్శనాలు ప్రారంభించుచున్నారు 10:30దాతలు ఆ తర్వాత ఉదయం 11 టిటిడి రిటైర్డ్ ఉద్యోగులను దర్శనాలకు అనుమతిస్తారు కాగా గురు శుక్రవారాల్లో ఉదయం 8 గంటలకు బ్రేక్ దర్శనాలు ప్రారంభించాలని టిటిడి నిర్ణయించింది.